అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
బుధవారం 15, జనవరి 2024 | సంపుటి :02 | సంచిక :290 | పేజీలు :05

## మార్కెట్‌లో అగ్ని ప్రమాదం

### కాలిబూడిదైన పత్తి బస్తాలు

ఖమ్మం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో గల పత్తి యార్డులో బుధవారం సాయంత్రం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మంటల్లో మార్కెట్ యార్డ్ షెడ్ లో గల పత్తి బస్తాలు కాలి బూడిదవుతున్నాయి. ఒక లాటు పత్తి కాలిపోయినట్లు తెలిసింది. మంటలు ఎగసి పడుతున్నాయి

-అక్షరదర్బార్, ఖమ్మం




# డీలర్ కమ్ రైస్ మిల్లర్!

- ఓ వ్యాపారి మొదట సమీపంలోని గ్రామం వద్ద రైస్ మిల్లు స్థాపన
- తర్వాత భార్య పేర స్వగ్రామంలో రేషన్ షాపు కైవసం
- పరిసర గ్రామాల్లోని పలువురు రేషన్ షాపుల డీలర్లతో అవగాహన
- ప్రతినెల ఆ రేషన్ షాపుల నుంచి బియ్యం రైస్ మిల్లుకు తరలింపు
- సివిల్ సప్లై గోడౌన్ నుంచి కూడా నెలనెల మిగులు బియ్యం భాజాప్త ఆయన మిల్లుకే
- స్వప్రయోజనాల కోసం ప్రోత్సహిస్తున్న కొందరు అధికారులు
- ఖిలావరంగల్ మండలంలో కొనసాగుతున్న పరిస్థితి ఇది

02

రైస్ మిల్లర్లు కొందరు రేషన్ షాపుల డీలర్లు, సివిల్ సప్లై అధికారులతో అవగాహన కుదుర్చుకుని ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) రైస్ బిజినెస్ నిర్వహిస్తున్నారు. ప్రతి నెల కొన్ని రేషన్ షాపుల నుంచి నేరుగా పీడీఎస్ రైస్ ను తమ రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. అంతేకాదు పౌరసరఫరాల సంస్థకు చెందిన మండల లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్ గోదాముల్లో కోతలతో నెల నెల మిగులుతున్న పీడీఎస్ రైసును కూడా తమ రైస్ మిల్లులకు చేర్చుతున్నారు ఈ క్రమంలో తమ సొంత వాహనాలను వినియోగిస్తున్నారు. సివిల్ సప్లై అధికారులు దన్నుగా నిలుస్తుండటంతో ఈ రైస్ మిల్లర్ల అక్రమ దందా జోరుగా సాగుతుంది. వరంగల్ జిల్లాలోని ఖిలా వరంగల్ మండలంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఓ రైసు మిల్లర్ భాజాప్త కొన్ని రేషన్ షాపులు, పౌరసరపాల సంస్థ గోదాము నుంచి ప్రతినెల పీడీఎస్ రైసును పెద్ద మొత్తంలో దర్జాగా తన రైస్ మిల్లుకు తరలిస్తున్నట్లు తెలిసింది. విచిత్రమేమిటంటే ఈ మిల్లర్ భార్య పేర ఇదే మండలంలోని ఓ గ్రామంలో ఒక రేషన్ షాపు కూడా ఉండటంవల్ల ఇతడి పీడీఎస్ రైస్ దందా అడ్డూ అదుపు లేకుండా సాగుతుంది. రేషన్ షాప్ డీలర్ కమ్ రైస్ మిల్లర్ గా ఇక్కడ పీడీఎస్ రైస్ వ్యాపారంలో తన రూటే సెప'రేట్' అనే రీతిలో దూసుకెళ్తున్నాడు. తమ స్వప్రయోజనాల కోసం కొందరు అధికారులు ఈ డీలర్ కమ్ మిల్లర్ కు అండగా నిలుస్తున్నట్లు సమాచారం.

-అక్షరదర్బార్, వరంగల్



## వైభవంగా శోభయాత్ర..

- పెద్ద రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు
- మార్నేని వంశస్థుల ప్రత్యేక పూజలు
- భారీగా తరలివచ్చిన భక్తజనం

04

## టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1980

- జీడబ్ల్యూయూఎంసీలో ఏర్పాటు
- పటిష్టంగా పథకాల అమలు
- మేయర్ గుండు సుధారాణి

05






# పారదర్శకమే..

- అపోహలువద్దు.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు..
- 26నుంచి నాలుగు స్కీమ్స్
- పటిష్ట కార్యాచరణ రెడీ
- సందేహాల నివృత్తికి కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్స్
- 16 నుంచి 20 వరకు పరిశీలన..
- 21నుంచి 25 వరకు గ్రామ సభలు..
- వెల్లడించిన ఉమ్మడి వరంగల్ కలెక్టర్లు

04

అర్హు, లందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నట్లు, ఇందు కోసం ఈ నెల 16 నుంచి 20 వరకు నిర్వహించే క్షేత్ర స్థాయి పరిశీలన, 21 నుంచి 25 వరకు గ్రామ, వార్డు సభలకు జిల్లా ప్రజలు సహకరించాలని వరంగల్, హన్మకొండ కలెక్టర్, డాక్టర్ సత్య శారదా, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. నాలుగు పథకాల క్షేత్ర స్థాయిలో పరిశీలన, గ్రామసభల నిర్వహణకు నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు.

– అక్షర దర్బార్, వరంగల్

## 18న జనగామలో జాబ్ మేళా

03

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

04

బుధవారం
15.01.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక



# డీలర్ కమ్ రైస్ మిల్లర్!



అక్షరదర్బార్, వరంగల్ : రైస్ మిల్లర్లు కొందరు రేషన్ షాపుల డీలర్లు, సివిల్ సప్లై అధికారులతో అవగాహన కుదుర్చుకుని ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) రైస్ బిజినెస్ నిర్వహిస్తున్నారు. ప్రతి నెల కొన్ని రేషన్ షాపుల నుంచి నేరుగా పీడీఎస్ రైస్ ను తమ రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. అంతేకాదు పౌరసరఫరాల సంస్థకు చెందిన మండల లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్ గోదాముల్లో కోతలతో నెల నెల మిగులుతున్న పీడీఎస్ రైసును కూడా తమ రైస్ మిల్లులకు చేర్చుతున్నారు ఈ క్రమంలో తమ సొంత వాహనాలను వినియోగిస్తున్నారు. సివిల్ సప్లై అధికారులు దన్నుగా నిలుస్తుండటంతో ఈ రైస్ మిల్లర్ల అక్రమ దందా జోరుగా సాగుతుంది. వరంగల్ జిల్లాలోని ఖిలా వరంగల్ మండలంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఓ రైసు మిల్లర్ భాజాప్త కొన్ని రేషన్ షాపులు, పౌరసరపాల సంస్థ గోదాము నుంచి ప్రతినెల పీడీఎస్ రైసును పెద్ద మొత్తంలో దర్జాగా తన రైస్ మిల్లుకు తరలిస్తున్నట్లు తెలిసింది. విచిత్రమేమిటంటే ఈ మిల్లర్ భార్య పేర ఇదే మండలంలోని ఓ గ్రామంలో ఒక రేషన్ షాపు కూడా ఉండటంవల్ల ఇతడి పీడీఎస్ రైస్ దందా అడ్డూ అదుపు లేకుండా సాగుతుంది. రేషన్ షాప్ డీలర్ కమ్ రైస్ మిల్లర్ గా ఇక్కడ పీడీఎస్ రైస్ వ్యాపారంలో తన రూటే సెప'రేట్' అనే రీతిలో దూసుకెళ్తున్నాడు. తమ స్వప్రయోజనాల కోసం కొందరు అధికారులు ఈ డీలర్ కమ్ మిల్లర్ కు అండగా నిలుస్తున్నట్లు సమాచారం.

### - నిబంధనలకు పాతర

- ఓ వ్యాపారి మొదట సమీపంలోని గ్రామం వద్ద రైస్ మిల్లు స్థాపన
- తర్వాత భార్య పేర స్వగ్రామంలో రేషన్ షాపు కైవసం
- పరిసర గ్రామాల్లోని పలువురు రేషన్ షాపుల డీలర్లతో అవగాహన
- ప్రతినెల ఆ రేషన్ షాపుల నుంచి బియ్యం రైస్ మిల్లుకు తరలింపు
- సివిల్ సప్లై గోడౌన్ నుంచి కూడా నెలనెల మిగులు బియ్యం భాజాప్త ఆయన మిల్లుకే
- స్వప్రయోజనాల కోసం ప్రోత్సహిస్తున్న కొందరు అధికారులు
- ఖిలావరంగల్ మండలంలో కొనసాగుతున్న పరిస్థితి ఇది

అక్రమార్జన కోసం కొందరు అధికారులు నిబంధనలను పాతరేస్తూ ఈ డీలర్ కమ్ రైస్ మిల్లర్ కు సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు తెలుస్తుంది. నిబంధనల ప్రకారం రైస్ మిల్లర్ కుటుంబ సభ్యుల పేర రేషన్ షాపు ఉండొద్దని సమాచారం. ఈ రైస్ మిల్లరు భార్య పేర ఒక రేషన్ షాపుతో పాటు ఈ షాపునకు అనుబంధంగా రైస్ మిల్లు సమీపంలోనే ఇంకో ఉప రేషన్ షాపు కూడా పనిచేస్తున్నట్లు సమాచారం. దీంతో రేషన్ షాపుల డీలర్ల పాటు సివిల్ సప్లై అధికారులతో ఒక డీలర్ గా సదరు రైస్ మిల్లర్ అవగాహనే కుదుర్చుకొని సులువుగా తన అక్రమ దందా కొనసాగిస్తున్నట్లు స్థానికంగా టాక్ ఉంది అలాగే నిబంధనల ప్రకారం ప్రభుత్వం నియమించిన ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ల వెహికల్స్ లో మాత్రమే సివిల్ సప్లై ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము వద్ద పీడీఎస్ రైసు లోడ్ కావల్సి ఉండగా ఇక్కడ రైస్ మిల్లర్ వెహికల్స్ లో పీడీఎస్ రైస్ లోడ్, రవాణా జరుగుతుండటం చర్చనీయమైంది. అంతేకాదు తన భార్య పేర ఉన్న రేషన్ షాపును పక్కన పెడితే వరంగల్ లో ఒక రేషన్ షాపు పీడీఎస్ రైస్ ఈ రైస్ మిల్లర్ వేలిముద్రతోనే విడుదలవుతున్నట్లు తెలిసింది. ఇన్చార్జి డీలర్లు పలువురు నిర్వహిస్తున్న కొన్ని రేషన్ షాపులూ ఈ రైస్ మిల్లర్ ఆధీనంలోనే పనిచేస్తున్నట్లు తెలిసింది. డీలర్ కమ్ రైస్ మిల్లర్ కు అన్ని విధాలుగా హెల్ప్ చేస్తూ డీల్ ప్రకారం కొందరు అధికారులు ముడుపులను పుచ్చుకుంటున్నట్లు సమాచారం. గోదాముకు వస్తున్న సన్న బియ్యాన్నీ అధికారులు కొందరు ఈ రైస్ మిల్లర్ ద్వారే క్యాష్ చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఇదంతా తెలిసినా ఉన్నతాధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండటం సర్వత్రా చర్చనీయాంశమైంది.

## పక్కా ప్లాన్ తో రైస్ మిల్లు

ఖిలావరంగల్ మండలంలోని ప్రధాన రహదారిలో గల ఓ గ్రామానికి చెందిన వ్యాపారి పీడీఎస్ రైస్ బిజినెస్ చేయడానికి పక్కా ప్లాన్ తో మొదట సమీపంలో గల ఓ గ్రామం క్రాస్ రోడ్డు వద్ద ఏడెనిమిదేళ్ల క్రితం రైస్ మిల్లును నిర్మించాడు. ఆ తర్వాత కొంతకాలానికి అధికారుల సహకారంతో తన స్వగ్రామంలోని రేషన్ షాపు డీలర్ షిప్ ను తన భార్య పేర దక్కించుకున్నాడు. ఇక స్కెచ్ ప్రకారం పీడీఎస్ రైస్ అక్రమ దందా స్పీడ్ పెంచాడు. పరిసర గ్రామాల్లోని సుమారు 20 రేషన్ షాపుల డీలర్లతో అవగాహన కుదుర్చుకున్నట్లు సమాచారం. ఇంకేముంది ప్రతినెల ఏనుమాముల సివిల్ సప్లై ఎంఎల్ఎస్ పాయింటు గోదాము నుంచి సదరు రేషన్ షాపులకు నెల నెల పీడీఎస్ రైస్ దిగిన తర్వాత మిగులు బియ్యాన్ని తన సొంత వాహనం ద్వారా రైస్ మిల్లర్ క్రాస్ రోడ్డులో గల తన రైస్ మిల్లుకు తరలిస్తున్నాడు. అలాగే అధికారులతో అవగాహన కుదుర్చుకొని ఏనుమాముల ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము నుంచి కూడా నెల నెల మిగులు బియ్యాన్ని క్రాస్ రోడ్లోని తన రైస్ మిల్లుకు చేర్చుతున్నట్లు తెలిసింది. ఈ గోదాము పరిధిలోని రేషన్ షాపుల డీలర్లకు ప్రతినెల తూకం వేసి గాకుండా బ్యాగుల లెక్కన అందజేస్తూ క్వింటాకు దాదాపు రెండు కిలోల చొప్పున అధికారులు మిగుల్చుకుంటున్నారనే ఆరోపణలున్న విషయం తెలిసిందే. ఈ లెక్కన నెలా మిగులుతున్న రూ.లక్షల విలువైన కొన్ని వందల క్వింటాళ్ల పీడీఎస్ రైసును గోదాము నుంచి సదరు రైస్ మిల్లర్ సొంత వాహనాల ద్వారా నేరుగా తన రైస్ మిల్లుకు చేర్చుతున్నట్లు సమాచారం. అంతేకాదు తన భార్య రేషన్ షాపు ఉండటం వల్ల ఈ రైస్ మిల్లర్ పీడీఎస్ అక్రమ దందా సాఫీగా సాగుతున్నట్లు తెలిసింది.



# పద్మశాలి ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

అక్షరదర్బార్, హనుమకొండ: తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం,ఉమ్మడి వరంగల్ జిల్లా 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సంఘం కార్యాలయంలో డీఆర్‌డీవో మేన శ్రీను బుధవారం అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను ఇంకా విస్తృత పరచాలని, నిరుపేద పద్మశాలి విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. తెలంగాణ పద్మశాలి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కోడం రవిప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఆర్.బాలరాజు, సంఘం నాయకులు కె.రాజమౌళి, డి.సాయిరాజ్, బి.సురేష్, ఎ.నాగరాజు, జి.రాజమౌళి, ఎస్.లింగమూర్తి, కె.రమేష్; రజిత, శివప్రసాద్, గురుప్రసాద్, రాజ్‌కుమార్‌లతో పాటు వివిధ శాఖల పద్మశాలి ఉద్యోగులు పాల్గొన్నారు.

# జవాబుదారీతనంగా నిర్వహించాలి

### - గ్రామసభలపై హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్య

అక్షరదర్బార్, ఆత్మకూరు: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అమలు చేసేందుకుగాను నిర్వహించే గ్రామ సభలు జవాబుదారీతనంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మండల్ స్థాయి ఆఫీసర్స్ (పంచాయతీ సెక్రెటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్ తో నిర్వహించిన అవగాహన సదస్సు, శిక్షణ కార్యక్రమం, గ్రామస్థాయి బృందాలు మరియు క్లస్టర్ స్థాయి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఈనెల 21 నుంచి 25 వరకు నిర్వహించే గ్రామసభలు ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై నిర్దేశించిన భూములను, మైనింగ్ భూములను వివరాలు ఖచ్చితంగా సేకరించాలని అన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన భూముల వివరాలు సూచించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఆదాయ వివరాలను సేకరించి అర్హులైన రేషన్ కార్డుల జాబితాలు లబ్ధిదారులు మధ్య దళారులను ఆశ్రయించకుండా సరియైన రీతిలో అర్హులైన వారి జాబితాలు గ్రామ సభలో ప్రజలకు నివేదించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలకు ముందే ఒకరోజు ప్రజలను వచ్చి అభ్యంతరాలను సేకరించి, ఉన్నతాధికారుల సలహా మేరకు తుది జాబితాను తయారుచేసి గ్రామ సభలలో జాబితాను ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయి కమిటీలు, సబ్ కమిటీలు పూర్తిస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

## కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం
# అభివృద్ధికి కృషి చేయండి

- రామగిరి కోట ను టూరిజం హబ్ గా తీర్చిదిద్దండి
- కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ కు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి



కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ కి వివరిస్తున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

అక్షర దర్బార్, కాటారం:జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంతో పాటు పెద్దపల్లి జిల్లాలోని మంథని – రామగిరి'ని ఆధ్యాత్మిక, వారసత్వ పర్యాటక సర్క్యూట్ గా గుర్తించి అభివృద్ధి చేయాలని
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు బుధవారం ఆయనను కలిసి మంథని నియోజకవర్గ పరిధిలోని కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం, రామగిరి కోటను టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చొరవ చూపాలని వినతి పత్రం అందజేశారు. 'దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలో గోదావరి నది ఒడ్డున వెలిసిన కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయానికి వేయ్యేళ్లకు పైగా చరిత్ర ఉంది. దేశంలో ఎక్కడా కనిపించని విధంగా గర్భ గుడిలో రెండు శివలింగాలు పూజలందుకుంటున్నాయి. ఒకటి ముక్తేశ్వరునిది (శివుడు), మరొకటి కాళేశ్వరునిది (యముడు). ఏటా లక్షలాది మంది భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటున్నారు. ఈ ఏడాది మేలో సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. 30 లక్షల నుంచి 40 లక్షల మంది ఇక్కడ పవిత్ర స్నానాలను ఆచరించేందుకు వస్తారని అంచనా వేస్తున్నాం. ఇక్కడే 2027లోనూ గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. అప్పుడు కోటి మందికి పైగా వచ్చే అవకాశముంది. సోమ్ నాథ్, కేదార్ నాథ్, మహాకాళేశ్వర్, అయోధ్య, కాశీ ల మాదిరిగా ఎంతో ప్రత్యేకత కలిగిన ఈ ఆలయాన్ని కూడా ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక, ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయొచ్చు. ఇప్పటికే ఇందుకు సంబంధించి సమగ్ర ప్రణాళికను రూపొందించాం. దీని అమలుకు కేంద్రం సహకరించాలి. భక్తుల సౌకర్యార్థం పుష్కరాలు మొదలయ్యే నాటికి ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసేలా చొరవ చూపాలి' అని విజ్ఞప్తి చేశారు. 'రామగిరి కోటకు సుమారు 1200 ఏళ్ల చరిత్ర ఉంది. రామాయణంలోనూ దీని గురించిన ప్రస్తావన ఉంది . రాముడి ఆలయాలు, జలపాతాలు, ఎన్నో ఔషధ మొక్కలు ఇక్కడున్నాయి. ఒక ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రానికి కావాల్సిన అన్ని ఆకర్షణలు ఇక్కడున్నాయి. ఈ కోటను సందర్శించేందుకు ఎక్కడెక్కడి నుంచో పర్యాటకులు వస్తున్నారు. స్వదేశీ దర్శన్ 2.0 లేదా ఇతర పథకాల కింద ఈ కోటను మెగా టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలి' అని కోరారు.



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

## గంజాయి పట్టివేత
### ఇద్దరు నిందితుల అరెస్ట్

అక్షరదర్బార్, కేసముద్రం : మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య కథనం ప్రకారం... ఈ రోజు ఉదయం కేసముద్రం ఎస్ఐ మురళీదర్ తన సిబ్బందితో కోరుకొండపల్లి క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించడంతొ కారును ఆపి తనికీ చేసారు. ఏపీ కి చెందిన పఠాన్ అస్లాం ఖాన్, వెదుల ప్రదీప్ కుమార్ అక్రమంగా వైజాగ్ సీలేరు నుండి ఎండు గంజాయిని వాహనంలో తీసుకువస్తూ పట్టుబడ్డారు. వారిని అదుపులోకి తీసుకొని 5 కిలోల గంజాయిని ( విలువ రూ. 125000 /-), కారును, రెండు మొబైల్ ఫోన్ లను సీజ్ చేసారు. వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ..కేసు విషయంలో మహబూబాబాద్ రూరల్ సిఐ పి సర్వయ్య, కేసముద్రం ఎస్ఐ మురళీధర్, సిబ్బంది రాజు, రామకృష్ణ, మహేందర్,వెంకన్న, మధు లను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ అభినందించారు.



## వైభవంగా గౌరీ దేవి పూజ

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్ లో ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో గౌరీ దేవి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గౌరీ దేవిని సామూహికంగా గాజుల బండి, పూల బండి, పండ్ల బండి, కూరగాయల బండ్లలో పెట్టి నోముకున్నారు. కార్యక్రమంలో గందెశిరీష, సాయి లత,స్వాతి, కీర్తి, శాంతి, స్వప్న, లిఖిత, రజిని, అర్చన, స్వప్న కుమారి, తదితరులు పాల్గొన్నారు.



ఉర్సు ఉత్సవాలకు అందజేస్తున్న చాదర్

## ఉర్సు ఉత్సవాలకు గిలాఫ్ పంపిన
# మాజీ ఎమ్మెల్యే చల్లా..

అక్షర దర్బార్, పరకాల : ఈ నెల 16 ,17 తేదీలలో అన్నారం షరీఫ్ ఉర్సు ఉత్సవాలకు పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి స్వగృహం నుండి యాఖుబ్ షరీఫ్ దర్గా కు సమర్పించుటకు గిలాఫ్ చాదర్ జిల్లా మైనారిటీ నాయకుల ద్వారా పంపించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ అన్నారం షరీఫ్ దర్గా మత సామరస్యానికి ప్రతీక ఆ దేవుడి ఆశీస్సులతో అందరు సోదరబావంతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు నయీమోద్దీన్, దామెర మాజీ వైస్ ఎంపిపి జాకిర్ అలి,జిల్లా మైనారిటీ నాయకులు జలాలొద్దిన్, ఇస్మాయిల్ , సంగెం మాజీ కో అప్షన్ మన్సూర్ అలి,ఆత్మకూరు దామెర అధ్యక్షులు సంజీవ రెడ్డి, గండు రాము, పెద్దాపురం సొసైటీ చైర్మన్ బొల్లు రాజు, కొగిలివాయి ఎంపిటిసి కిరణ్, మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి పాల్గొన్నారు.

## 18 న జాబ్ మేళా

అక్షర దర్బార్, జనగామ: జనగామలోని శ్రీరామ్ చిట్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ లో 30 ఉద్యోగాలకు జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి మల్లయ్య తెలిపారు. 18వ తేదీన శనివారం ఉదయం 10:30 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే శ్రీరామ్ చిట్స్ కంపెనీ లోని బిజినెస్, మార్కెటింగ్ డెవలప్మెంట్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల ఇంటర్వ్యూ లకు డిగ్రీ ఉత్తీర్ణత పొంది 18 నుండి 35 సంవత్సరాల యువతీ యువకులు అర్హులుగా తెలియజేసారు. ఇతర వివరాలకు కార్యాలయ సెల్ నెంబర్ 7995430401 ను సంప్రదించాలని సూచించారు.

## చిన్నారులను ఆశీర్వదించిన
# గంట కళావతి

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్ లో బుధవారం ప్రతిపక్షం పత్రిక ఉమ్మడి జిల్లా బ్యూరో కోకిల చంద్రమౌళి అల్లుడి జన్మదిన వేడుకలకు పరకాల పట్టణ మహిళ బిఆర్ఎస్ అధ్యక్షురాలు గంట కళావతి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.



# నూతన భవనంలోకి ఏఐసీసీ

- ప్రారంభించిన పార్టీ చీఫ్ ఖర్గే



అక్షరదర్బార్, న్యూ ఢిల్లీ : ఢిల్లీలోని కోట్లా రోడ్డులో నూతనంగా నిర్మించిన ఆరు అంతస్థుల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ కాంగ్రెస్ నేత సోనియా గాంధీ ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాల్గొన్నారు. ప్రస్తుతం అక్బర్ రోడ్డు 24వ నంబర్ బంగ్లాలో ఏఐసీసీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ బంగ్లాల్లో పార్టీ కార్యాలయాలు ఉండకూడదని గతంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకు అనుగుణంగానే పార్టీలు సొంత భవనాలు నిర్మించుకున్నాయి. ఐదు దశాబ్దాలుగా అక్బర్ రోడ్డులోనే కాంగ్రెస్ కార్యకలాపాలు నిర్వహించింది. 1978 నుంచి ఇది ఏఐసీసీ కేంద్ర కార్యాలయంగా ఉంది. కోట్లా మార్గ్ కు ఏఐసీసీ కార్యాలయాన్ని తరలించినా.. అక్బర్ రోడ్డు నుంచి కూడా కార్యకలాపాలు ఉంటాయని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. 2008లో దీన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్ లో కాంగ్రెస్ పార్టీకి కేంద్ర ప్రభుత్వం స్థలం కేటాయించింది. అనంతరం దీన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్ నుంచి కోట్లా మార్గ్ వైపు ప్రవేశాన్ని మార్చుకున్నారు. 2009లో కేంద్ర కార్యాలయం నిర్మాణం మొదలు పెట్టారు. 15 ఏళ్ల పాటు ఇందిరాగాంధీ భవన్ నిర్మాణం సాగింది. దీనిని నేడు లాంచనంగా ప్రారంభించారు. ఈ నూతన భవనానికి ఇందిరా భవన్ గా నామకరణం చేశారు.

బుధవారం
15.01.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

# పారదర్శకమే..

- అపోహలు వద్దు..అర్హులందరికీ సంక్షేమ పథకాలు..
- 26నుంచి నాలుగు స్కీమ్స్
- పటిష్ట కార్యాచరణ రెడీ
- సందేహాల నివృత్తికి కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్స్
- 16 నుంచి 20 వరకు పరిశీలన..
- 21నుంచి 25 వరకు గ్రామ సభలు..
- వెల్లడించిన ఉమ్మడి వరంగల్ కలెక్టర్లు

అక్షర దర్బార్, వరంగల్: అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నట్లు, ఇందు కోసం ఈ నెల 16 నుంచి 20 వరకు నిర్వహించే క్షేత్ర స్థాయి పరిశీలన, 21 నుంచి 25 వరకు గ్రామ, వార్డు సభలకు జిల్లా ప్రజలు సహకరించాలని వరంగల్, హన్మకొండ కలెక్టర్, డాక్టర్ సత్య శారదా, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, మహబూబాబాద్ కలెక్టర్ అద్వేత్ కుమార్ సింగ్, జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. నాలుగు పథకాల క్షేత్ర స్థాయిలో పరిశీలన, గ్రామసభల నిర్వహణకు నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు.

## పంట వేసినా వేయకపోయినా..

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని కలెక్టర్లు తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయకపోయినా అందుతుందని, రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరాకు 12 వేలు పెట్టుబడి సాయం ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి బాధ్యులుగా ఉంటారని, వారు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయానికి యోగ్యం కాని భూములను ధృవీకరించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. వ్యవసాయ యోగ్యం కాని భూముల జాబితాను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించడంతో పాటు చదివి వినిపించాలని తెలిపారు.

## రెండు విడుతలుగా..

భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని చెప్పారు. 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ కింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని అన్నారు. జనవరి 16 నుండి 20 వరకు గ్రామ, వార్డులలో ఆయా బృందాలు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తారని, జనవరి 21 నుండి 25 వరకు గ్రామ, వార్డు సభలు నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందన్నారు. అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత, ఏ గ్రామంలో ఎంత మంది అర్హులకు మొదటి విడత ఇల్లు అందించాలనేది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## సర్వే ఆధారంగా రేషన్ కార్డులు

నూతన రేషన్ కార్డులు జారీ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి అన్ని జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని, మండల స్థాయిలో ఎంపీడీఓ, మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు నోడల్ అధికారులుగా ఉంటారని తెలిపారు. జాబితాను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించాలని గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలు, అర్బన్ లో 2 లక్షలతో పాటు 3.5 ఎకరాలు వెట్, 7 ఎకరాలు డ్రై ల్యాండ్ ప్రామాణికంగా ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కార్యదర్శులను, ఎంపీడీఓలను సంప్రదించాలని, లేదా కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నెంబర్ లో ఫోన్ చేయాలని కలెక్టర్లు కోరారు.



మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

# వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలి

**డైట్ ప్రకారం మెనూ పాటించాలి**

**మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై సమీక్ష**

అక్షర దర్బార్, మహబూబాబాద్ : వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వేత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, గిరిజన, అన్ని సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలలో ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. వసతి గృహాల నిర్వహణ, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, తదితర సౌకర్యాలను కల్పించాలని అన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రత్యేక అధికారులు సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై సమీక్ష సమావేశం, తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవసరం ఉన్న చోట అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, నిర్మాణం, మరమ్మత్తులు చేయాలని కోరారు. ఆర్ఓ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి. జెడ్పీ సీఓ పురుషోత్తం, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# 18 న జాబ్ మేళా

అక్షర దర్బార్, జనగామ: జనగామలోని శ్రీరామ్ చిట్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ లో 30 ఉద్యోగాలకు జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి మల్లయ్య తెలిపారు. 18వ తేదీన శనివారం ఉదయం 10:30 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే శ్రీరామ్ చిట్స్ కంపెనీ లోని బిజినెస్, మార్కెటింగ్ డెవలప్మెంట్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల ఇంటర్వ్యూలకు డిగ్రీ ఉత్తీర్ణత పొంది 18 నుండి 35 సంవత్సరాల యువతీ యువకులు అర్హులుగా తెలియజేసారు. బయోడేటా లేదా రెజ్యూమ్ లతో తగిన విద్యార్హతల ధ్రువీకరణ పత్రాలతో జాబు మేళా కు హాజరుకావాలని ఇతర వివరాలకు కార్యాలయ సెల్ నెంబర్ 7995430401 ను సంప్రదించాలని సూచించారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

అక్షరదర్బార్, కరీంనగర్ : జగిత్యాల జిల్లా మెట్పల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల దాడులు నిర్వహించారు. మార్టిగేజ్ కోసం రూ.5వేలు లంచం తీసుకుంటూ ఎస్ ఆర్ ఓ అసిఫ్ఉద్దీన్, ఔట్సోర్సింగ్ ఉద్యోగి రవి, డాక్యుమెంట్ రైటర్ సహాయకుడు ఆర్మూర్ రవి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడటం కలకలం రేపింది.

# అధికారులు నిబద్ధతతో పని చేయాలి

**:పరకాల ఆర్డీఓ డాక్టర్ కె నారాయణ**

అక్షర దర్బార్,శాయంపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలవిధివిధానాలపై మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎంపీడీవో ఫణిచంద్ర అధ్యక్షతన బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల ఆర్డిఓ డాక్టర్ కె నారాయణ,డిడబ్ల్యూఓ జయంతి హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో మండల స్థాయి అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల 16( నేటి )నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వే లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని వెల్లడించారు. అలాగే నేటి నుంచి 20 వరకు లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, 21 నుంచి 25 వరకు డేటా ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని, ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్లను,ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, ఈ సర్వే, గ్రామ సభల పట్ల ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.





మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటభాస్కర్

# సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 26 జనవరి 2025 నుండి ప్రారంభం చేసే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత కార్డుల జారీ మరియు ఇందిరమ్మ ఇండ్ల గురించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలపై అవగాహన కల్పించడం కొరకు బుధవారం నుండి మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.నూతన ఆహార భద్రత కార్డుల జారీ మరియు రైతు భరోసా గురించి తహసీల్దారు ఏ.వెంకట బాస్కర్, మండల వ్యవసాయ శాఖ అధికారి యస్ శ్రీనివాస్ లు వివరించారు. రైతు ఆత్మీయ భరోసా మరియు ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పై మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ఏపిఓ ఇందిర లు వివరించారు. అలాగే పరకాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వార్డులలో చేపట్టే వెరిఫికేషన్ గురించి మున్సిపల్ కమిషనర్ సుష్మ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఏ.ఈ.ఓ లు ఆర్.ఐలు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, క్లస్టర్ ఆఫీసర్లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరైనారు.

# సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలి

- టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1980
- జీడబ్ల్యూఎంసీ లో ఏర్పాటు
- పటిష్టంగా పథకాల అమలు
- మేయర్ గుండు సుధారాణి



బల్దియా సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ గుండు సుధారాణి

అక్షర దర్బార్, వరంగల్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలు పారదర్శకంగా అర్హులకు అందాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలన్నారు. జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను విజయవంతం చేయాలని ఆదేశించారు.లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, బృందాలు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని దిశా నిర్దేశం చేసారు. కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడేతో కలసి వార్డు ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లు) విధివిధానాలపై మేయర్ సమీక్షించారు. సందేహాలు నివృత్తికి బల్దియా ప్రధాన కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ 1800 425 1980, మొబైల్ నెం. 9701999645 ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిడబ్ల్యూఎంసీ వ్యాప్తంగా నోడల్ అధికారుల పర్యవేక్షణలో నియమించిన వార్డు ప్రత్యేక అధికారులు నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల 16(రేపటి) నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వే లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేసి, 21 నుంచి 25 వరకు నిర్వహించే వార్డు సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, డేటా ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని, ఫ్లెక్సీలు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, వార్డు సభల్లో వచ్చే ఫిర్యాదులపై స్వీకరించాలన్నారు. వార్డు సభల నిర్వహణ తేదీలను ఆయా వార్డులో ముందస్తుగా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజాపాలన లో దరకాస్తూ చేసుకొని వారి దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు.

## బల్దియాలో కంట్రోల్ రూం

సందేహాల నివృత్తికి బల్దియా ప్రధాన కార్యాలయంలో కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నంబర్1800 425 1980, మొబైల్ నెం. 9701999645 ఏర్పాటు చేసినట్లు మేయర్ తెలిపారు. జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్, ఇందిరమ్మ ఇండ్ల పథక నోడల్ అధికారి డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే మాట్లాడుతూ..ఆయా పథకాల క్షేత్ర స్థాయిలో సర్వే, పరిశీలనకు నియమించిన బృందాలు పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. బల్దియా వ్యాప్తంగా నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే గురువారం సాయంత్రం లోగా పూర్తి కావాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, వరంగల్ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ప్రత్యేక అధికారులు పుష్పాలత, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, పన్నుల అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ నాగేశ్వర రావు, సర్వే బృందాలు, తదితరులు పాల్గొన్నారు.



సలీమాకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఎన్జీఎఫ్ సభ్యులు

# సహాయం చేద్దాం.. ప్రాణాన్ని నిలబెడదాం..

## ఎన్జీఎఫ్ అధ్యక్షుడు చిర్రా యాకాంతం గౌడ్

అక్షర దర్బార్,తొర్రూరు/నెల్లికుదురు: చేయి చేయి కలుపుదాం సహాయాన్ని అందిద్దాం.. నిండు ప్రాణాన్ని నిలబెడదామని ఎన్జీఎఫ్ అధ్యక్షులు చిర్రా యాకాంతం గౌడ్ పిలుపునిచ్చారు. మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎండీ సలీమా గత కొంతకాలంగా లివర్ వ్యాధితో బాధపడుతోంది. లివర్ మార్పిడి ఆపరేషన్ ఖర్చు రూ.30 లక్షలు అవుతుందని వైద్యులు సూచించారు. అంత స్థోమత లేక ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. ఎన్జీఎఫ్ సభ్యులు ముందుకొచ్చి సలీమా ఆపరేషన్ ఖర్చు కోసం రూ.లక్ష బుధవారం ఎన్జీఎఫ్ అధ్యక్షుడు చిర్రా యాకాంతం గౌడ్, జనరల్ సెక్రెటరీ మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా యాకాంతం గౌడ్ మాట్లాడుతూ..ఉన్న ఊరు కన్నతల్లి నినాదంతో ఏర్పడి 32 మంది సభ్యులతో కొనసాగుతున్న ఎన్జీఎఫ్ ఆపదలో ఉన్న ఎందరినో ఆదుకున్నదని, సంస్థలో సభ్యునిగా ఉన్న షరీఫ్ తల్లి సలీమను ఆదుకోవడానికి సభ్యులు ముందుకు రావడం, అమెరికాలో ఉన్న చిదిరాల రాజు రూ.50 వేలు పంపించడం అభినందనీయమన్నా. కార్యక్రమంలో ఎన్జీఎఫ్ ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస చారి, దిలీప్ కుమార్, చిర్ర వెంకట్, చందు, బొల్లు అశోక్ కుమార్, పెరుమాండ్ల సుమన్, అజయ్ గౌడ్, అజీమ్, ఉమేష్, శ్రీపాల్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



# వైభవంగా శోభయాత్ర

- పెద్దరథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు
- మార్నేని వంశస్తుల ప్రత్యేక పూజలు
- భారీగా తరలివచ్చిన భక్తజనం

అక్షర దర్బార్, వర్ధన్నపేట: ఐనవోలు మల్లిఖార్జున స్వామి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా మల్లన్న స్వామి వారికి మహా నివేదనగా మార్నేని వంశస్థుల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పెద్దబండి శోభాయాత్ర కన్నులపండువగా సాగింది. తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఇంటి నుంచి ప్రత్యేకంగా అలంకరించిన షిడిరథం (పెద్ద బండి)ను మార్నేని వంశస్థుల ప్రత్యేక పూజల అనంతరం గ్రామ పురవీధులగుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన లైటింగ్,డీజే, డప్పు కళాకారుల ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకను చూడటానికి చుట్టుపక్కల గ్రామాలనుంచి జనం వేలసంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.